# రచన - జీవితం

—కె. వి. ఆర్. శర్మ

రచన ప్రారంభించి కొద్ది కాలమే అయినా ఆంధ్రుల అభిమాన రచయిత్రిగా గొప్ప పేరు సంపాదించింది కస్తూరి. అభిమానుల నుండి అసంఖ్యాకంగా ఉత్తరాలు వస్తుండేవి. వాటిని చూసుకొని తను జీవితంలో ఏదో గొప్ప విషయం సాధించినట్లు తృప్తిపడుతుంటుంది. సంసార విషయాలకన్న తను రచనలు చేయడంలోనే ఎంతో ఆనందం పొందుతున్నట్లు 'సైకలాజికల్'గా ఫీల్ అయ్యేది. సాధారణంగా తన రచనల్లో స్త్రీలపై పురుషుల ప్రభావాన్ని ఎత్తి చూపుతుంది. అందువల్లనే తను కొంతమంది పురుష పాఠకుల అభిమానిని కాలేకపోయింది. "మీరు ఒక మంచి రచయిత్రిగా పుట్టటం ఆంధ్రుల అదృష్టం. కాని మీరు మీ రచనల్లో పక్షపాత బుద్ధిని పోనిచ్చుకున్నారు కాదు. ఎంతసేపటికీ స్త్రీలకే సమస్యలున్నట్లు, పురుష జాతికి లేనట్లు వ్రాస్తారు. ఇది న్యాయంగా తోస్తుందా మీకు? అని కొంతమంది పాఠకులు (మగ) వ్రాస్తుంటారు. అందుకు తనేం బాధపడదు. కానీ ఈమధ్య తను "దారితప్పిన బాటసారి" అన్న నవల వ్రాసినప్పటినుండి భర్తలో ఒక విధమైన మార్పు వచ్చినట్లు మాత్రం గ్రహించగలిగింది. ఆ మార్పు ఎందుకు ఎలా వచ్చిందో అర్థం కావటంలేదు. ఎంతో అవసరమైతేనే గాని మాట్లాడటం లేదు. తనేం తప్పుచేసిందని ఇంతటి కఠిన శిక్ష? దీనికంతటికి కారణం తన రచనలేనా? అటువంటప్పుడు తనెగా మొదట నన్ను ప్రోత్సహించి ఇంతటి దాన్ని చేసింది! వారి సహకారమే లేకపోతే తను అభిమాన రచయిత్రిగా స్థానం సంపాదించుకొని ఉండగలిగేదేనా! మనసులో లేనిపోని అనుమానాలతో కలతలు రోజురోజుకు పెంచుకుంటూ వుంటే మధ్య పిల్లలు మానసికంగా దెబ్బతింటారేమోనని తన భయం. ఏది ఏమైనప్పటికీ దీని ప్రభావం పిల్లలపై పడకూడదు. మనసులో ఏదైనా వుంటే ముఖం కట్టుకొని అడగొచ్చుకదా!

కాలచక్రంలో రోజులు క్షణాలుగా దొర్లిపోతున్నాయి. అయినా భర్తలో తను ఆశించిన మార్పు కలగలేదు. ఎప్పుడూ క్షణం విడచి వుండలేరాయన ఇప్పుడు తనవునికినే భరించలేనట్లుగా ప్రవర్తిస్తున్నారు. కాలమే తన సమస్యకు సమాధానం చెప్పగలదని ఎంతసరిపెట్టుకున్నా మనసు కుదుటపడటంలేదు. ఈ మధ్యకాలంలో మనసు బాగాలేక రచనలు కూడా సరిగా సాగటంలేదు. ఇదివరకు ఒకరాత్రికే కథను పూర్తిచేసేది అటువంటి తను "పరిష్కారం" అన్న కథ మొదలుపెట్టి నాలుగురోజులుఅయినా పూర్తి చెయ్యలేకపోతుంది. ఒకపక్క పత్రికలవాళ్లు సీరియల్ వ్రాసిమ్మని తొందర చేస్తున్నారు. ఒక కథ పూర్తిచెయ్యటానికే సతమతమవుతున్న తను ఈ పరిస్థితిలో నవల వ్రాసివ్వగలనా! అని సందేహంలో పడింది కస్తూరి.

ఉదయం పదిగంటలకల్లా భర్త ఆఫీసుకు వెళ్ళిపోయాడు. పిల్లలు భర్తకంటే ముందుగానే స్కూలుకు వెళ్ళారు. తలనొప్పి భరించలేనంతగా వుంది. వెంటనే స్టౌవ్ మీద నీళ్ళు మరుగుతున్నాయి. వెంటనే వెళ్ళి కాఫీ పొందుదాం కొంచెం ఎక్కువగా వేసింది. స్ట్రాంగ్ కాఫీ అంటేనే తనకిష్టం. తలుపు తాళం వేసి, పోస్టాఫీసుకు వెళ్ళి కథ పోస్టు చేసింది. వెనకనుండి "హలో కస్తూరి బాగున్నావా?" అన్న పిలుపుతో ఉలిక్కిపడి వెనక్కి తిరిగి చూసింది తన క్లాస్‌మేట్ దుర్గ.

"చాలా కాలానికి కలుసుకున్నాం దుర్గా! అసలెట్లు ఎన్నాళ్ళయింది ఈ ఊరొచ్చి మీకు?" ఆప్యాయంగా దుర్గ చెయ్యినొక్కుతూ అన్నది కస్తూరి.

"ఈ మధ్యనే మా వారిని ఇక్కడికి ట్రాన్స్‌ఫర్ చేశారు. రెండు నెలలయింది వచ్చి. ఇక్కడే మా ఇల్లు వెళదాం రా" అంటూ దుర్గ ఇంటికి దారితీసింది. మధ్యలో "ఏమ్మా ఏమిటి పిల్లలు" అంటూ కస్తూరివైపు చూసింది దుర్గ.

"ఇద్దరు ఆడపిల్లలు ఒక మొగపిల్లవాడు" ఏదో ఆలోచిస్తూ పరధ్యాన్నంగా చెప్పింది కస్తూరి.

కాలేజీలో చదువుతుండే రోజుల్లో ఎప్పుడూ గలగలపారే సెలయేరులా పరుగులు పెడుతూ, నవ్వించి, కవ్వించి, ఏడిపించినటువంటి ఆనాటి కస్తూరేనా తను ఇదు గంభీరంగా, కొండలా నిలుచొని వున్నది? మూడు పదులు దాటని కస్తూరిలో అప్పుడే అరవై ఏళ్ళ అనుభవాలు గూడుకట్టుకొని తొంగిచూస్తున్నట్లనిపించింది దుర్గకు. అసలు విషయం ఏమిటో తెలుసుకుందామని మనసు తొందరచేసినా దానికి అపుడే సరియైన అదను కాదని సమాధానపరచుకుంది దుర్గ.

[తరువాయి 14 వ పుటలో]

# రచన - జీవితం

(11వ పుట నుండి)

"శ్రమ అనుకోకుండా ముందు మంచి స్ట్రాంగ్ కాఫీ చేసివ్వాలే దుర్గా" అన్నది కస్తూరి దుర్గ ఇంట్లోకి అడుగు పెడుతూ.

"ఈమాత్రం దానికే 'శ్రమ' అనే పదం ఉపయోగించకే తల్లీ! వుండు క్షణంలో తయారుచేసుకొని వస్తాను" అంటూ వంటగదిలోకి దారితీసింది దుర్గ. కస్తూరి అక్కడే వున్న సోఫాలో కూర్చొని ముందున్న వారపత్రికను తిరగేస్తూ వుంది. అలా ఎంతసేపు పత్రికను చదువుతూ కూర్చుందో దుర్గ వచ్చి టిఫిన్ ప్లేటు ముందుంచి భుజం తట్టేవరకూ తెలీదు

"నాకెంతో ఇష్టమైన మైసూర్ బజ్జీ చేశాను. తొందరగా తిను లేకపోతే చల్లారిపోతాయి ఆ...... అన్నట్లు అడగటం మర్చిపోయాను మళ్ళీ ఈ మధ్య నవలేమన్నా వ్రాశావా?' అందంగా, విశాలంగా వున్న కస్తూరి కళ్ళలోకి చూస్తూ అడిగింది దుర్గ

కొబ్బరి చట్నీతో నోట్లో వేసుకోబోతున్న మైసూర బజ్జీని ఒక క్షణం ఆగమని చెప్పి 'ఈ మధ్య నవలలేం వ్రాయలేదు కథలే వ్రాశాను. నవలకు మంచి 'ప్లాట్' దొరకలేదు కాని మొన్ననే ఒక ఐడియా తట్టింది ఈరోజునుంచే వ్రాయటం మొదలుపెట్టాలి' అంటూ చివరి బజ్జీని నోట్లో వేసుకుంది కస్తూరి.

★ ★ ★

హేమలత ఒక గొప్ప రచయిత్రి, అభ్యుదయ వాదియైన రామారావును ప్రేమించి పెండ్లి చేసుకుంటుంది. కాని తను ఏ కథ వ్రాసినా, ఏ నవల వ్రాసినా అది తననే దృష్టిలో పెట్టుకొని వ్రాస్తున్నట్లు అనుకొని భార్యతో కొంతవరకూ ముభావంగా వుంటాడు రామారావు. భర్తలో ఆ మార్పు ఎందుకు వచ్చిందో అర్థం చేసుకోలేకపోతుంది హేమలత. అనవసరంగా కోపాలు పెంచుకొని కలహించుకుంటే కలహ కారణాలు సమసిపోయినా ఆవేశంలో అనుకున్న మాటలను పెంచకుండా తుంచటమే ఉత్తమ మార్గంఅని తను చాలాసార్లు సర్దుకొని పోయినప్పటికి ఏవిధంగానైనా కలహానికి కారణాలు వెతుకుతుంటాడు రామారావు. 'చివరకు మన సంసారాన్ని కూడా పత్రికలో ఎక్కించేదాకా నీకు నిద్ర పట్టలేదన్నమాట. ఏమైనా సరే ఒక ప్రశ్నడుగుతాను సూటిగా సమాధానంచెప్పు' అంటాడు ఒకరోజు రామారావు

'మీరు చెప్పదలచుకున్న దేమిటో సూటిగా చెప్పండి. డొంక తిరుగుడు దేనికి?' ఎదురుప్రశ్న వేస్తుంది హేమలత.

'ఇకనుండి నీవు రచనలు చెయ్యటానికి వీలులేదు'

'కారణం'

'అనవసరం'

'మీరు వ్రాయటం ఆపమన్నంత మాత్రాన మీ గురించి నా వ్యక్తిత్వాన్ని, స్వాతంత్ర్యాన్ని చంపుకొని బానిసగా మాత్రం బ్రతకటం అనేది కల్లలోమాట' ఉద్వేగంతో కూడిన స్వరంతో అన్నది లత.

'భర్తగా కోరటంకాదు. ఆజ్ఞాపిస్తున్నాను'

'భర్తగా మీరు ఆజ్ఞాపించినా ఆ కోరిక పాటించటం ఎంతవరకూ సమంజసమో అక్కడి భార్యగా నాకు ఆలోచించే అధికారంఉందని మాత్రం మీరు మర్చిపోకండి' తెగేసిచెప్పింది హేమలత.

★ ★ ★

సాయంకాలం ఆరు గంటలు కావస్తుంది భర్త ఆఫీసునుంచి ఇంటికి రాలేదు. పిల్లలు ఆడుకోటానికి బయటకు వెళ్ళారు. దుర్గ ఇంటికి వెళ్దామని చీరె మార్చుకొని అద్దం ముందర కూర్చొంది జడ అల్లుకోటానికి అంతలో అనుకోకుండా దుర్గ రావటంతో కస్తూరి ఆశ్చర్యపోయింది

'నా దగ్గరకే రావాలని బయలుదేరుతున్నాను. అనుకోకుండా నువ్వే వచ్చావు ఏమిటి విశేషం?' అంటూ జడ అల్లుకోవటం పూర్తిచేసి దుర్గవైపు చూసింది కస్తూరి

'మొఖానికి మా ప్రాణాలు తీస్తున్నావు తల్లీ'

'ఏమిటి...... నేనా...... 'సందేహంగా దుర్గవైపు చూస్తూ అన్నది కస్తూరి

"అవును...... నువ్వు కాదు కాని ......నీ సీరియల్ 'ఎండమావులు' మంచి సస్పెన్స్‌లో పెట్టి ముగింపు వచ్చే సంచికలో అన్నావు ఇంతకు ముగింపు ఏమిటో తెలుసుకునేదాకా నాకు మనసు మనసులో లేదు ముగింపు ఏమిటో నిన్ను అడుగుదామనే ఇలా వచ్చాను అన్నట్లు హేమలత ఆత్మహత్య చేసుకుంటుందా! లేక భర్త రామారావు కోరికపై రచనలు చెయ్యటం ఆపుతుందా! ఏమిటో తొందరగా చెప్పు' ఏం చెపుతుందో అని కస్తూరి ముందుకు ఆత్రంగా వంగింది దుర్గ

ముగింపు ఇంకా రాయలేదు' దుర్గా ఈ రాత్రే వ్రాసి రేపు ప్రెస్ వాళ్ళకు ఇవ్వాలి ముగింపు ఎలా చేస్తే బాగుంటుందో అని నిన్ను అడుగుదామనే దగ్గరకు రావాలనుకున్నాను.

[తరువాయి 23 వ పుటలో]

# ధరల అదుపుకు ప్రయత్నం

—యు. పి. యస్.

ప. జర్మనీలో ఈయేడాదిధరలు పెరగకుండా స్థిరంగా వుండగలవని ప్రయివేటు పెట్టుబడులకు భారీయెత్తున ఋణాలు లభించగలవని ఈ యేడాది నిర్వహించబడిన తొలి ప్రముఖ ఆర్థికసంబంధమైన చర్చలో పాల్గొన్న ప. జర్మనీ ఆర్థిక ఆర్థిక సహకార శాఖామంత్రి ఆచార్య కారల్ స్కిల్లర్ హామీ యిచ్చారు. ఈ విషయంగా ఆయన ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాన్ని వివరిస్తూ ప్రభుత్వం తన వ్యయాన్ని చాలా మట్టుకు తగ్గించుకుని ఆ విధంగా పొదుపుచేయబడిన 4 బిలియన్ మార్కుల రు. 800 కోట్లు ధనంలో కొంతను ప్రయివేటు యాజమాన్యంగల సంస్థలకు ఋణంగా మంజూరుచేయటం జరుగుతుందని ఈ ఋణాన్ని వారు ఉత్పత్తులను పెంచి ధరలను అదుపులో పెట్టటానికి స్వదేశంలోనూ విదేశాల్లోనూ వారు వాణిజ్య పరంగావున్న బాకీలను తీర్చటానికి వినియోగించుకోవటానికి మాత్రమే మంజూరు చేయటం జరుగుతుందని వెల్లడించారు.

ఈ సందర్భంగా ఆయన ధరలను అదుపులో పెట్టేవిషయమై ప్రస్తావించి ధరలు అదుపులోకి వస్తాయన్న నమ్మకం ఈ మూడు నెలల ధరల సూచిక కల్గించింది. 1972 ఫిబ్రవరిలో నిత్యావసర వస్తువుల ధరలు రెండు శాతంకంటే ఎక్కువ పెరగలేదు. ఇదే 1971 ఫిబ్రవరి 5 2 శాతం పెరగటం జరిగిందని ఇక పారిశ్రామిక వస్తువుల విషయంలో 1971 ఫిబ్రవరి ధరలతో పోలిస్తే 1972 ఫిబ్రవరిలో కేవలం 2.6 శాతం మాత్రమే పెరుగుదల కనిపించిందని వివరించారు ధరలను అదుపులో పెట్టటానికి ప్రజాబాహుళ్యం ప్రభుత్వానికి తోడ్పడటం అవసరమని పన్నుల బకాయిలు అదివరలో తీసుకున్న ఋణాలు సకాలంలో ప్రభుత్వానికి చెల్లించటం తోడు "పొదుపును" అలవర్చుకోవటం వారి బాధ్యతలుగా గుర్తించాలని శ్రీ స్కిల్లర్ ఉద్ఘాటించారు ఈ సందర్భంగా ఆయన ఇటీవల జరిగిన పరిశీలనలు వివరిస్తూ జనాభాలో సగంమంది తమ ఆదాయంలో కొంతభాగాన్ని భవిష్యత్తు కోసం దాచుకోవటం జరుగుతున్నదని మూడవభాగం వేసవి విహార యాత్రలకు వ్యయపరుస్తున్నారని తక్కినవారు సుఖసౌఖ్యాలకు వినోదకాలక్షేపానికి సంబంధించిన వస్తువులకోసం దుబారా చేస్తున్నారని వెల్లడించారు.

---

(14వ పుట నుండి)

ఇంతలోకి నీవే వచ్చావు. చిన్ననాటి నుంచి తను ఒక మంచి రచయిత్రిగా పేరు సంపాదించాలని ఎన్నో కలలు కన్నది హేమలత. ఆ కలలు కలలుగా కుండా తన ఆశయం ఫలించినందుకు ఒక విధంగా సంతృప్తి మరోవిధంగా గొప్పవిజయం సాధించానన్న గర్వం హృదయంలో నింపుకుంటుంది. దాని కోసం ఎంతో కృషి చేసింది. అటువంటది ఈనాడు భర్త వద్దనగానే మాని వేయాలా? లేక అతనిమాటను ఎదురించి వ్రాసి ప్రతిరోజూ తన సంసారంలో ప్రత్యక్షనరకం సృష్టించుకొని జీవితాంతం బాధపడాలా? మరి తన జీవితానికి పరిష్కారమార్గం ఏమిటి? చెప్పు దుర్గా! ఇప్పుడు హేమలత పాత్రను ఏ విధంగా చిత్రించాలో నువ్వే నిర్ణయించు. హేమలత స్థానంలో నువ్వుంటే ఏంచేసేదానివి?" అంటూ ఉద్రేకంగా ఒకవిధమైన బాధగాను చెప్పింది.

ఆ ఉద్రేకం వెనక దాగివున్న భావాన్ని, బాధ వెనకవున్న బాధ్యతను అర్థం చేసుకోలేని దుర్గ "నాకు పరిష్కార మార్గం ఒక్కటే కనిపిస్తుంది హేమలత రామారావుకు విడాకు లివ్వటమే మంచిది. కేవలం స్త్రీఅయి పుట్టినంత మాత్రాన భర్తకు అన్ని విషయాల్లోను అణిగిమణిగి వుండి తన వ్యక్తిత్వాన్ని చంపుకొని జీవచ్ఛవంలా బ్రతుకు సాగించాలని ఎక్కడైనా చట్టంలో వ్రాసి వుందా?"

"కరెక్టు దుర్గా! సరిగా నేనూహించి దేదే చెప్పావు నువ్వుచెప్పినట్లే రామారావుకు హేమలత విడాకు లిచ్చినట్లు వ్రాస్తాను." అని అంటున్నపుడు కస్తూరి కళ్ళలో ఉబికిన కన్నీటిని దుర్గకు కనబడనీయకుండా అటు పక్కకు తిప్పింది.

"థ్యాంక్యూ కస్తూరి ...... నా మీద నీకామాత్రం అభిమాన మున్నందుకు" అంటూ వెళ్ళటానికి లేచింది దుర్గ గుమ్మందాకా వెళ్ళి టా. ...టా ... చెప్పి ఇంట్లోకి వచ్చింది కస్తూరి తన జీవితసమస్యకు చక్కని పరిష్కారాన్ని సూచించినందుకు మనసులోనే కృతజ్ఞతలు తెలుపుకుంటూ. ★